నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మూసాపేట: సైబర్ సిటీ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఈనెల 24న విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ భీమలింగప్ప సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు వివేక్‌నగర్, రోడ్డు నంబర్ 1,3,4, ప్రతిభా డిగ్రీ కాలేజీ, న్యూ బాలాజీనగర్, వైఎస్ఆర్ విగ్రహం ప్రాంతం, హనుమాన్ ఆలయం ప్రాంతాలు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్, వివేక్‌నగర్ రోడ్డు నంబర్ 1,2, 3, 4, ప్రతిభా డిగ్రీ కాలేజీ, ఓమిని ఆసుపత్రి, వైఎస్ఆర్ విగ్రహం ప్రాంతం, బాలాజీనగర్ దర్గా, శాంతి నిలయం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నంబర్లు

కూకట్‌పల్లి: నియోజకవర్గంలో ఏమైనా విద్యుత్ సమస్యలు ఉత్పన్నమైతే ఈ ఫోన్ నంబర్లకు ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవాలని ఆ శాఖ అధికారులు తెలిపారు. కూకట్‌పల్లి డీఈ 8712472652, కూకట్‌పల్లి ఏఈ 8712472700, భాగ్యనగర్ ఏఈ 8712472698, ఆల్విన్‌కాలనీ 8712472696, హైదర్‌నగర్ ఏఈ 8712472699, ఫ్యూజ్ ఆఫ్ కాల్ నంబర్ కూకట్‌పల్లి 8712472717, భాగ్యనగర్ 8712472715, ఆల్విన్‌కాలనీ 8712472713, హైదర్‌నగర్ 8712472716, కూకట్‌పల్లి కంట్రోల్ రూమ్ 8712472721, 9490153508 నంబర్లను సంప్రదించాలని వారు సూచించారు.

సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోనే సియట్ లేఔట్

సాక్షి, సిటీబ్యూరో: శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి మండలాల సరిహద్దులోని గుట్టల బేగంపేట, అల్లాపూర్ మధ్యనున్న సున్నం చెరువు ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్‌టీఎల్) పరిధిలోనే సియెట్ (ఎస్ఐఈటీ) లేఔట్ వస్తోందని హైడ్రా స్పష్టం చేసింది. ఆ లేఔట్‌కు సంబంధించి గతంలో ఇచ్చిన డ్రాఫ్ట్ లేఔట్‌ను హెచ్ఎండీఏ రద్దు చేయడం ఇదే కారణమని పేర్కొంది. గతంలో అక్కడ ఇళ్ల నిర్మాణానికి అనుమతిచ్చిన జీహెచ్ఎంసీ కూడా వాటిని రద్దు చేసింది. ఈ పరిస్థితుల్లో తమకు న్యాయం చేయాలంటూ సియట్ లేఔట్ ప్లాట్ల యజమానులు ఆందోళన చేయడంలో అర్థం లేదని హైడ్రా పేర్కొన్నది. సున్నం చెరువు 32.60 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. 1975లో సర్వే ఆఫ్ ఇండియా లెక్కలు, గ్రామ రికార్డులు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. హైకోర్టు ఆదేశాల మేరకు ఇరిగేషన్, రెవెన్యూ, జీహెచ్ఎంసీ విభాగాలతో కలిసి హైడ్రా సర్వే చేయించినా ఇదే తేలింది. ప్రస్తుతం ఆ లేఔట్‌లో ఎలాంటి నిర్మాణాలు లేవు. ఖాళీగా ఉన్న ప్లాట్లకు సంబంధించి వాళ్లు తాము అర్హులమని భావిస్తే నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని హైడ్రా సూచించింది. ఆ చెరువు పునరుద్ధరణ పనులకు ఆటంకం కలిగించవద్దని విజ్ఞప్తి చేసింది.

పాడైన హెరిటేజ్ పాలు.. స్టోర్ మేనేజర్‌పై కేసు

మూసాపేట: సూపర్ మార్కెట్లో కొనుగోలు చేసిన హెరిటేజ్ పాల ప్యాకెట్లు పాడైపోయాయని స్టోర్ మేనేజర్, సిబ్బందిపై కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మూసాపేటలోని మెరీనా స్కైలో నివాసముండే రిటైర్డ్ ఉద్యోగి ఈ.రాములు ఆదివారం మెరీనా స్కై ఆవరణలోని రత్నదీప్ సూపర్ మార్కెట్లో హెరిటేజ్ టోన్డ్ మిల్క్ ప్యాకెట్లు రెండు కొనుగోలు చేశాడు. ఆదివారం ఒక ప్యాకెట్‌ను ఉపయోగించగా మంచిగా ఉన్నాయని, సోమవారం రోజు తన భార్య టీ చేసేందుకు మరో పాల ప్యాకెట్ ఓపెన్ చేయగా దుర్వాసన వచ్చిందని, రెండు గిన్నెల్లో ఆ పాలను వేడి చేయగా పూర్తిగా పాడైపోయాయని, ఇదే విషయాన్ని వెంటనే సూపర్ మార్కెట్ మేనేజర్‌ను, సిబ్బందిని అడిగితే నిర్లక్ష్యపు సమాధానంతో పట్టించుకోవడంలేదని కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పరామర్శ

మోతీనగర్: అనారోగ్యంతో బాధపడుతున్న తులసీనగర్ బీఆర్ఎస్ బస్తీ అధ్యక్షుడు శ్రీనివాస్‌ను అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం సోమవారం పరామర్శించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బంగారు సాంబయ్య, రాములు, హనుమంతు, స్వామి, రాజలింగం, కిషన్, కొండయ్య, సత్యమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

30న ట్రిపుల్ ఐటీలో 'టెక్నాలజీ అండ్ సినిమా'

రాయదుర్గం: ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో 'టెక్ ఫార్వర్డ్' రీసెర్చ్ సెమినార్ సిరీస్‌లో భాగంగా జూన్ ఎడిషన్‌ను ఈనెల 30వ తేదీన నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లో 'టెక్నాలజీ అండ్ సినిమా' అనే అంశంపై ఈ సమావేశం జరుగుతుంది. హైసియా మేనేజింగ్ కమిటీ సభ్యుడు మనోహర్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో బాహుబలి చిత్ర నిర్మాత శోభు యార్లగడ్డ, ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొ. పి జె నారాయణన్ ప్రత్యేక ఉపన్యాసం చేస్తారు.

పట్టాలిచ్చి..రిజిస్ట్రేషన్లు మరిచారు.!

- పదేళ్లుగా పర్వత్‌నగర్‌వాసుల ఎదురుచూపు
- సుమారు 70 మందికి స్థలాల కేటాయింపు
- 60 మంది ఒక్కొక్కరు రూ.1.20 లక్షల వరకు చెల్లింపు



రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వానికి చెల్లించిన నగదు రశీదు



జీఓ 59పై అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ అధికారులు (ఫైల్)

మోతీనగర్: 4 దశాబ్దాల క్రితం హైటెక్ సిటీకి సమీపంలో కూకట్‌పల్లి పూర్వ మోతీనగర్ డివిజన్, పర్వత్‌నగర్ ఆవిర్భవించింది. నాటి ప్రభుత్వాలు కూలీ, నాలీ చేసుకుంటూ జీవించేవారితో పాటు కుష్టు రోగులకు కొండలు, గుట్టలు ఉన్న ప్రాంతాన్ని ఇళ్ల స్థలాల కోసం కేటాయించింది. పర్వత్‌నగర్‌లో ప్రస్తుతం గజం జాగా ధర లక్ష పై చిలుకే పలుకుతోంది. అలాంటిది నాడు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం లేకపోవడంతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ప్రస్తుత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు నాటి సీఎం దృష్టికి తీసుకెళ్లి పట్టాలు ఇప్పించారు. అంతవరకు బాగానే ఉన్నా సుమారు పదేళ్ల క్రితం 59 జీఓ ప్రకారం ప్రభుత్వ ఆదేశాల మేరకు గజానికి ఇంత చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేస్తామని ఆదేశాలు జారీ చేశారు. దీంతో సుమారు 70 మందిలో 60 మంది ఒక్కొక్కరు రూ. 1.20 లక్షలు ఇద్దరు రూ.3 లక్షల చొప్పున చెల్లించారు. నాటి నుంచి కాలం వెళ్లదీశారే తప్ప పని మాత్రం చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి ట్యాక్స్, వాటర్ నల్లా బిల్లులు సైతం క్రమం తప్పకుండా చెల్లిస్తున్నారు. రిజిస్ట్రేషన్లు అయితే ఇళ్లు అమ్ముకునేందుకు పెళ్లీడుకొచ్చిన పిల్లల అవసరాలకు, బ్యాంకుల్లో లోన్లు సైతం వస్తాయని ఎదురుచూస్తున్నారు. గతంలో 59 జీఓపై పలుమార్లు అవగాహన సైతం కల్పించారు. కూలీనాలీ చేసుకునే తాము తమ వద్ద డబ్బులు లేకున్నా వడ్డీలకు తెచ్చి చెల్లించిన రిజిస్ట్రేషన్లు చేయలేదని బాధితులు వాపోతున్నారు. రెవెన్యూ శాఖలో ఉన్నతాధికారిగా ఉన్న నవీన్‌మిట్టల్, నాటి మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్లను మంత్రులను, సెక్రటేరియట్‌లోని ఉన్నతాధికారులను పలుమార్లు సైతం కలిసి సమస్యను విన్నవించారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ప్రభుత్వానికి డబ్బులు చెల్లించిన వారికి ఎలాంటి షరతులు లేకుండా రిజిస్ట్రేషన్ చేయాలని జీఓ బాధితుల సంఘం ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

రిజిస్ట్రేషన్ చేసి ఆదుకోవాలి..



59 జీఓ కింద తమ ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో పదేళ్ల క్రితం రూ. 1.20 లక్షల చొప్పున చెల్లించాం. ఇప్పటివరకు కాలం వెల్లదీస్తున్నారే పట్టించుకోవడం లేదు. అటు రిజిస్ట్రేషన్ కోసం తెచ్చిన అప్పులు కూడా పెరిగిపోతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రిజిస్ట్రేషన్ చేసి ఆదుకోవాలి.

– విజయ, పర్వత్‌నగర్ నివాసి

ప్రభుత్వం పట్టించుకోవాలి..



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత నాటి, నేటి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషితో ప్రభుత్వం ఇళ్ల పట్టాలు జారీ చేసింది. 59 జీఓ కింద రిజిస్ట్రేషన్ చేస్తామని ప్రభుత్వం చెప్పగా సుమారు 70 మంది డబ్బులు కట్టారు. కానీ రిజిస్ట్రేషన్ మాత్రం చేయలేదు. ఇప్పటికైనా ఎమ్మెల్యే సంబంధిత ఉన్నతాధికారులు, సీఎం, దృష్టికి తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ అయ్యేలా చొరవ తీసుకోవాలి.

– మహమ్మద్ జాహిద్ షరీఫ్ బాబా, పర్వత్‌నగర సంక్షేమ సంఘం అధ్యక్షుడు

నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలి



సీసీ రోడ్డు నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ అధికారులు

ఆల్విన్‌కాలనీ: దత్తాత్రేయ కాలనీ, పాపమ్మకాలనీలో నిర్మించనున్న సీసీ రోడ్ల ప్రాంతాలను ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యతా ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టి గౌడ్, జగదీశ్, అశోక్, రామకృష్ణ, ఏఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న బండి రమేశ్ తదితరులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ కింద రూ. 2.60 లక్షల పరిహారం మంజూరైంది. దీంతో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్ బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకుని బిల్లులు చెల్లించలేని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కుక్కల రమేశ్, అయాజ్, అస్లాం, హమీద్, రాజ్ పటేల్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత చేతిరాత శిక్షణ శిబిరం ప్రారంభం



చేతిరాత మెళకువలు నేర్పిస్తున్న మల్లయ్య

జగద్గిరిగుట్ట: అందమైన చేతిరాత ఆత్మ విశ్వాసాన్ని పెంచడంతో పాటు, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తూ పరీక్షల్లో అధిక మార్కులు సాధించేందుకు ఉపయోగపడుతుందని జగద్గిరిగుట్ట జడ్పీ పాఠశాల హెచ్ఎం సుభాష్ చంద్రాబోస్ రెడ్డి అన్నారు. జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో పాఠశాలలో వారం రోజుల పాటు నిర్వహించే ఉచిత ల్యూసిడా చేతిరాత శిక్షణా శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. మొదటి రోజు నాలుగు సెక్షన్లతో కలిపి 215 మంది విద్యార్థులు పాల్గొని చేతిరాత మెళకువలు నేర్చుకున్నారు. అకాడమీ డైరెక్టర్ వంపు మల్లయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు విజయం సాధించేందుకు చేతిరాత ఉపయోగ పడుతుందని, క్యాలీగ్రఫీ టెక్నిక్‌తో దీనిని సాధించవచ్చని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుభాష్, రత్నం, నరేందర్ రెడ్డి, త్రివేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూహెచ్‌లో రక్తదానం



రక్తదాతలకు సర్టిఫికెట్, గిఫ్ట్ ఓచర్‌ను అందజేస్తున్న దృశ్యం

బాలానగర్: ఎస్‌బీఐ 70వ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని జేఎన్టీయూ, ఎస్‌బీఐ సంయుక్తాధ్వర్యంలో జేఎన్టీయూలోని హెల్త్ సెంటర్‌లో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 150 మంది విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది రక్తదానం చేశారు. రక్తదాతలకు ఎస్‌బీఐ తరఫున రూ. 500 విలువైన గిఫ్ట్ ఓచర్, సర్టిఫికెట్‌ను జేఎన్‌టీయూ వీసీ ప్రొ. టి. కిషన్ కుమార్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శోభారాణి, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్: ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కాలనీ వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సూచించారు. గాజుల రామారం డివిజన్ కైసర్‌నగర్‌లోని డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయం నుంచి బాలానగర్ వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును సోమవారం ప్రారంభించి బస్సులో ప్రయాణించారు. కార్యక్రమంలో డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు సాధుల వేణు, సలహాదారులు సాజీద్, ఖాసీం, ఉపాధ్యక్షుడు ఎం.డి. అతిక్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.వలి, కోశాధికారి బింగి యాదగిరి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.

మనూలో 'మంథన్' వర్క్‌షాపు



సమావేశంలో వీసీ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్, అతిథులు

రాయదుర్గం: భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ నిధులతో 'దివ్యాంగ్ సార్థి–స్మార్ట్ యాక్సెస్' వనరులు, సాధనాలు అనే ప్రాజెక్ట్ కింద మనూలో సోమవారం జాతీయ అవగాహన వర్క్‌షాప్ 'మంథన్'ను వీసీ ప్రొ.ఐనుల్ హసన్ ప్రారంభించారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ అదనపు డైరెక్టర్ డాక్టర్ సంతోష్ కె పాండే మాట్లాడుతూ వైకల్యాలున్న వ్యక్తుల్లో డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించడం, సాంకేతిక పరిజ్ఞానం కల్పించడం లక్ష్యంగా భారత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. ఆధార్, యూపీఐ, డిజి లాకర్, ఓఎన్‌డీసీ వంటి ప్రధాన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ శ్రేణిలో ఈ ప్రాజెక్టు చేరుతుందన్నారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ ప్రదీప్‌కుమార్, ప్రొఫెసర్లు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ కమిటీల ఎన్నిక



ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నూతన కమిటీలతో నాయకులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు డివిజన్లలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి మునిరత్నం అరుణ్ మాదిగ, బాలానగర్ మండల ఇన్‌చార్జి యాదగిరి మాదిగ తెలిపారు. కూకట్‌పల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు మంద మధుకర్ మాదిగ, బ్యాగరి నర్సింహామాదిగ ఆధ్వర్యంలో ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ కమిటీలను సోమవారం వేశారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా తాండ్రా రంజిత్‌కుమార్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా సిద్ధూ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా నందకుమార్ మాదిగ, సంయుక్త కార్యదర్శిగా విష్ణు మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఎంఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడిగా సింగారపు శ్రీనివాస్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా తాండ్రా భాస్కర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మోషే మాదిగ, సంయుక్త కార్యదర్శిగా కొమ్ము శేఖర్ మాదిగతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన సభ్యులు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ అభివృద్ధితో పాటు జూలై 7న నిర్వహించనున్న ఆవిర్భావ దినోత్సవం విజయవంతం అయ్యేలా కృషి చేయాలని మునిరత్నం అరుణ్ మాదిగ కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు గుండమాల నరసింహ, నరేశ్, అనిల్, నవీన్, నర్సింహ, చందు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎంటమాలజీ ఏఈ సోని



పాల్గొన్న విద్యార్థినులు

మూసాపేట: మూసాపేటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంటమాలజీ డిపార్టుమెంట్ మూసాపేట సర్కిల్ ఏఈ సోని సోమవారం విద్యార్థులకు దోమల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు వారి ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా చూసుకోవడమే కాకుండా నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాత టైర్లు, కొబ్బరి మట్టలు, బోండాల్లో, రోడ్లపై పాత వస్తువులు, నీరు నిల్వ ఉన్న కుండీల్లో నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని సూచించారు. ఆ నిల్వల్లోనే దోమలు గుడ్లు పెట్టి లార్వాను పెంచి పోషిస్తాయని దీంతో మరిన్ని దోమలు విజృంభిస్తాయని వాటి వల్ల అనేక రోగాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. మీ ప్రాంతాల్లో ఫాగింగ్ చేయకపోయినా, కాల్వలు, రోడ్లపై నిల్వ ఉన్న నీటిలో మందును స్ప్రే చేయకపోయినా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగళ్ల కృష్ణకుమారి, ఎంటమాలజీ ఈఎఫ్ఏ యాదిలాల్, విద్యార్థినులు పాల్గొన్నారు.

అవుట్‌లెట్ సమస్య పరిష్కారానికి కృషి

లక్ష్మీవిహార్ ఫేజ్–2 కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి: లక్ష్మీవిహార్ ఫేజ్–2 కాలనీలో డ్రైనేజీ అవుట్‌లెట్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ లక్ష్మీవిహార్ కాలనీలో జలమండలి అధికారులతో కలిసి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా గాంధీ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్‌కు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం నరేందర్, మేనేజర్ అభిషేక్, కాలనీ అధ్యక్షులు రవీంద్రప్రసాద్ దూబే, ఉపాధ్యక్షులు గురుదత్తు, జాయింట్ సెక్రటరీ రఘువీర్, మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్, నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణరావు, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భాగ్యలక్ష్మీనగర్‌లో పర్యటన

శేరిలింగంపల్లి డివిజన్ భాగ్యలక్ష్మీనగర్‌లో ఎమ్మెల్యే గాంధీ పర్యటన సందర్భంగా కాలనీవాసులు సీసీ రోడ్లు, యూజీడీ లైన్లు, మంచినీటి పైప్‌లైన్, వీధి దీపాల ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో యూజీడీ, మంచినీటి పైప్ లైన్ల పనులు పూర్తవగానే సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. కార్యక్రమంలో డీజీఎం శరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాలనీలో డ్రైనేజీ మ్యాన్‌హోల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కాలనీవాసులు

ఇంద్రానగర్‌లో పాదచారుల వంతెన ఏర్పాటు చేయండి



వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

బాలానగర్: ఇంద్రానగర్, శ్రీశ్రీనగర్, రాజీవ్ గాంధీ నగర్‌ల ప్రజల సౌకర్యార్థం పాదచారుల వంతెనను ఇంద్రానగర్‌లో నిర్మించాలని కూకట్‌పల్లి సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ కోరారు. ఈమేరకు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో అధికారులకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు రోడ్డు దాటేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆయన వెంట నాయకులు పాల్గొన్నారు.

బొలెరో ఢీకొని మహిళ మృతి



కృతిక

మూసాపేట: బొలెరో వాహనం ఢీకొని ఓ మహిళ మృతి చెందగా, చిన్నారి విషమ పరిస్థితిలో ఉన్నది. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డబీల్‌పురాకు చెందిన జై కరణ్ కుటుంబ సభ్యులు తుల్జాపూర్‌కు వెళ్లి మొక్కులు తీర్చుకుని ఇంటికి వస్తున్నారు. కూకట్‌పల్లిలోని సౌత్ ఇండియా మాల్ వద్దకు రాగానే వారి కారు బ్రేక్ డౌన్‌అయి ఆగిపోయింది. కారులో నుంచి జై కరణ్ (70), కోడలు కృతిక (30), బాబు మాధవ్ (3)ను తీసుకొని బయటకు వచ్చాడు. వెనుక నుంచి మియాపూర్ మీదుగా వేగంగా వచ్చిన బొలెరో వాహనం ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా కృతిక చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. జై కరణ్, మాధవ్‌ను మెరుగైన చికిత్స కోసం యశోద ఆసుపత్రికి తరలించారు. ఇందులో మాధవ్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి



కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో నివాళులర్పించిన నాయకులు



మొక్కలు నాటుతున్న బాలు యాదవ్ తదితరులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాయినేని సూర్యప్రకాశ్‌రావు, అర్కనపల్లి సూర్యారావు హాజరై ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జి. పాపారావు, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు సీహెచ్. శ్రీనివాస్‌గౌడ్, శ్రీశైలం, డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, జి. రమేశ్, ఏ. భూపాల్ రెడ్డి, డివిజన్ నాయకులు కట్టా శంకర్‌రెడ్డి, దిలీప్, దుర్గాప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

బాలుయాదవ్ ఆధ్వర్యంలో..

ఆల్విన్‌కాలనీ: డివిజన్ అధ్యక్షుడు బాలుయాదవ్ ఆధ్వర్యంలో పాపిరెడ్డినగర్ డివిజన్‌లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఏసీ రెడ్డి, భూపాల్ రెడ్డి, గంగుల రాజిరెడ్డి, నరేశ్, సంపత్‌కుమార్, సంధ్య, కవిత, అరుణ, రజిని, రవికుమార్ యాదవ్, లోకేశ్, కామరాజు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

వివేకానందనగర్ డివిజన్‌లో..

వివేకానందనగర్ డివిజన్‌లోని బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడు డాక్టర్ ఎస్. వంశీ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం సరస్వతి శిశు మందిర్‌లో మొక్క నాటారు.

భాగ్యనగర్‌కాలనీలో..

భాగ్యనగర్ కాలనీ శక్తి కేంద్రం ఇన్‌చార్జి సైదులు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. డివిజన్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, సీనియర్ నాయకులు వేణుగోపాల్ యాదవ్, శ్రీనివాస్, కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు నాగరాజు, బాలాజీ, ప్రధాన కార్యదర్శి కృష్ణ, సైదమ్మ, శేఖర్, నర్సింగ్, చందు, కిరణ్ పాల్గొన్నారు.

స్నేహపురికాలనీలో...

స్నేహపురి కాలనీలో బీజేపీ పార్టీ దిమ్మ వద్ద మూసాపేట డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ నివాళులర్పించారు. డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎర్ర స్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ చారి, రాష్ట్ర డేటా సెల్ సభ్యుడు విజయ భవానీ, రాష్ట్ర లీగల్ సెల్ సభ్యురాలు సుగుణా రెడ్డి, సీనియర్ నాయకులు మల్లేశ్ గౌడ్, గున్నాల వినోద్‌కుమార్, నాగరాజు, రమేశ్ నాయర్, పిట్ల మనోహర్, సతీశ్‌చారి తదితరులు పాల్గొన్నారు.